# స్తంభాద్రి హాస్పిటల్ ప్రారంభం





**వనం నాగయ్య, కెరటం న్యూస్**

డా.గట్టినేని సురేష్, డా. హర్షతేజ పేర్ల, డా.మేదరమెట్ల అనిల్‌కుమార్, డా.రాఘవేంద్ర గుమ్మడి, డా.కృష్ణ సుమంత్ దోగిపర్తి, డా.సృజన చావా, డా.నవ్యశ్రీలలిత, డా.యష్మిత దోగిపర్తి తదితర వైద్య బృందం ఆధ్వర్యంలో ఆదివారం ప్రారంభించుకున్న స్తంభాద్రి హాస్పిటల్ ప్రారంభోత్సవానికి జిల్లాకు చెందిన అతిరథ మహారథులు హాజరయ్యారు. ప్రధానంగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, విశిష్ట అతిథులుగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్సీ పువ్వాడ నాగేశ్వరరావు, ప్రత్యేక ఆహ్వానితులుగా డీఎంహెచ్ఓ డా.బి. మాలతి, ఇండియన్ మెడికల్ అసోసి యేషన్ అధ్యక్ష, కార్యదర్శులు డా.కంభంపాటి నారాయణరావు, డా.కే.జగదీష్‌బాబు, ట్రెజరర్ డా.స్వప్న, విశిష్ట అతిథులుగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు, ఖమ్మం మేయర్ పూనుకొల్లు నీరజ, సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్‌రావు, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు వై.విక్రమ్, సీపీఐ, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు తోపాటు పలువురు ప్రముఖులు అతిథులుగా హాజరయ్యారు. మేనేజ్‌మెంట్ కమిటీ కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో హాస్పిటల్ లాంచనంగా రంభించుకున్నారు. ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించిన వేదపండితుల ఆశీర్వచనంతో స్తంభాద్రి హాస్పిటల్ మేనేజ్‌మెంట్ హాస్పిటల్ ప్రారంభోత్సవాన్ని గ్రాండ్ గా నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తదితరులు మాట్లాడుతూ... పేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో స్తంభాద్రి హాస్పిటల్ నాణ్యమైన వైద్య సేవలు తక్కువ ధరకే అందించి పేదలకు అండగా నిలవాలని కోరారు. జిల్లాలో హైదరాబాద్‌కు దీటుగా ప్రయివేటు హాస్పిటళ్లు తమ వైద్య సేవలు అందించడం సరైనదేననీ, అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో వైద్యం ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ల్యాబ్, అధునాతన మెడికల్ ఎక్విప్‌మెంట్, క్యాత్‌లాబ్, స్కానింగ్ మిషన్లు, తదితర ప్రత్యేక గదులు, వార్డులను పలువురు ముఖ్యనాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ వైద్యులు, రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.





